
# టెల్గు మేనర్స్ & కస్టమ్స్

శ్రీ కృష్ణ పరబ్రహణే నమః అన్నా, మాదా కబళం తల్లీ అన్నా ఒకటే అర్థం. రమా రమణ గోవిందో హారి అన్నా, ఇందిరా రమణ గోవిందో హారి అన్నా సేమ్మీసింగు. సూరదాస్‌కా ఏక్ పైసా దేదో అంటాడు. ఉత్తర హిందుస్థాన్‌లో కళ్లు లేని కబోది. శ్రీ రామచంద్ర పరబ్రహ్మణేనమః అమ్మా ఉపాదానం తల్లీ అంటాడు యాయివారప బ్రామిన్ యాచక వృత్తి అంటే అడుక్కోవటమైన దానికొక డిగ్నిటీ ఎటికేట్ వుంది. నువ్వింత తిను నా కింత పెట్టు అనేదే భారతీయ కల్చర్.

గాడ్ గివజ్ అవర్ డైలీ బ్రెడ్. అన్నంత శుద్ధ వైదీకంగా తెలుగువాడే కాదు, ఏ ఇండియనూ ఎవణ్ణీ అడగడు. బెగ్గింగ్‌కి మన కంట్రీలో సోషల్ అండ్ రిలిజియన్ శాంక్షను వుంది గనుకే రైలు పెట్టెలలోను ప్లాటు ఫారములపైన, బస్సు స్టాండులోను యాచకులను ప్రోత్సహించవద్దు అని బోర్డులు కట్టినా పోలీసుల్ని పెట్టి తరిమినా మనం యాచక్స్‌ని ప్రోత్సహించకుండా వుండలేము. పదిమందికింత పెట్టి నువ్వు తిను అన్న థీరీ మన నర నరమ్ముల్లో జీర్ణించిపోయివుంది.

అన్నపూర్ణా భవతీ భిక్షాందేహీ అని అది శంకరుడే కాదు. మన వీధుల్లో ముష్టి వాళ్ళు కూడా ఇల్లాళ్లను అన్నపూర్ణమ్మ తల్లీ అని సంబో

ధిస్తారు. దానం చేయటమంటే భగవదర్పితం శ్రీ కృష్ణార్పణమస్తు అనే సెంటిమెంట్ చాలా బలమైనది. నారాయణ స్వరూపుడైన భగవంతుని దరిద్రనారాయణులలో చూడమని వారికి సంతోషం కలిగిస్తే సర్వాంతర్యామి సంతృప్తుడవుతాడని మనవాళ్ళు నమ్ముతారు. ఆల్ మెన్ ఆర్ ఈక్వల్ అన్నా సర్వం జగన్నాధం అన్నా ఒకటే గదా!



ముద్దెట్టుకోడానికి ఫ్రీడం వుందికాని ముద్దెట్టుకోడానికి మనకి ఫ్రీడం లేదు. బాహాటంగా లవ్ మేకింగ్‌కి సోషల్ అండ్ రిలిజియస్ శాంక్షన్ లేదు. సినిమావారు ఓపెన్ ఎయిర్ శృంగారం చూపిస్తారంటే అది మనీ మేకింగ్ కాని లవ్ మేకింగ్ కాదు.

ముద్దెట్టుకోడం విషయంలో ఎంతో మేనర్స్ కల మన భారతీయ కల్చర్ యిప్పుడిప్పుడు మన వారికి బోధపడకుండా అయోమయమై పోతోంది, ఇంగ్లీషు మర్యాదలే మర్యాదలని మనకు బొత్తిగా మేనర్స్ లేవని మన అంకుల్స్ అండ్ కజిన్స్, మన మేనత్త కొడుకులూ మన మేనత్త మొగుళ్ళూ ఎట్ సెట్రా గోలపెడ్తూ వుంటారు.

మనం సింపుల్‌గా నమస్కారమండీ అంటామా, అవతలవారు అంత కంటె సింపుల్‌గా చిరంజీవ అంటాడు. గాడ్ సేవ్ ది కింగ్ అనరు. నావిష్ణు పృథ్వీపతి అంటారు మన వాళ్లు. ఇప్పుడిప్పుడు గుడ్‌మార్నింగ్ సార్ అంటున్నాను నిజంగా అవతలివాడికది గుడ్‌మార్నింగ్ అయినా

కాకపోయినా...మన నమస్కారం ముందు నిజంగా ళ్ళ గుడ్‌మార్నింగ్ ఎందుకూ పనికిరాదు.

ఆ మాటకొస్తే ఇంగ్లీషు మర్యాదల కంటె తెలుగు మర్యాదలు పోనీ భారతీయ మర్యాదలు చాలా బెటర్ అంటాన్నేను ఆలోచిస్తే.

ఎవరైనా మనింటికొచ్చి వెళ్ళిపోయేటప్పుడు "వస్తాను" ఇక ఇక వుంటాను" అని కూడా అంటారు, మన పువుంగవులు కూడా "వస్తాను తలుపేసుకో ధనలక్ష్మి" అంటారు. వస్తాను, వుంటాను అంటే రాను, వుండను ఇక వెళ్తాను అని అర్థం. వచ్చినవారు వెళ్తాను అని అన కూడదు. వచ్చిన వారిని పొమ్మని మనం చెప్పకూడదు. ఇవి తెలుగు మర్యాదలు. ఇంగ్లీషు పద్ధతులవారు గుడ్ నైట్, గుడ్‌బై, టాటా అని చెప్తారు. నిజంగా మనం ఎవరికీ గుడ్‌నైట్ గుడ్‌బై అని చెప్పం, చెప్ప కూడదు. అలా చెప్పవలసివస్తే రాం రాం అన్నమాట. రాం రాంభయ్యా అంటే జరగకూడని దేదో జరిగిపోయిందని అర్థం. శ్రీకృష్ణ యదు భూషణా, అరి సీతస్సలమందూ అని కూడా అంటాం. ఏదైన జరగ కూడని అవాంతరం వచ్చినప్పుడు రామ రామ, శివ శివ, హరి హరీ" అని కూడా అంటాము. "అయ్యో అయ్యో" అన్నా "నారాయణ నారా యణ" అన్నా ఒకటే ఫీలింగూ ఒకటే అర్థమూ."

మనకి పూర్వం జాతీయగీతాలంటూ లేవు కనుక నిశ్శబ్దంగా చేతులుకట్టుకుని నిలబడటం. జాతీయ జండాకు వందనం చేయటం. భోజనకాలే గోవిందనామస్మరణ గోవిందా గోవిందా అన్నంత ఈజీగా పట్టుబడలేదు. మనకి మంగళహారతులు అలవాటైనట్లు నేషనల్ అన్‌థెమ్ కాని జాతీయగీతాలు కాని అలవాటుకాలేదు. మంగళహారతి పళ్ళెం అని మంగళహారతి పాడినందుకు ఫీజుకూడా వసూలుచేస్తున్నాం. ఒకప్పుడిది ఫైవ్‌స్టటున్‌ల నుండి హండ్రెడ్స్ ధవుజండ్స్ వరకూ వుంటుంది.

"పరాబ్రహ్మ పరమేశ్వర" అని పాడకుండా మన వాళ్లు ఎంత ప్రోగెసివ్ నాటకమైనా తెర ఎత్తరు. కొబ్బరికాయ కొట్టాల్సిందే మంగళ

హారతి పాడాల్సిందే — పెళ్ళిళ్లలో అయిటం అయిటంకి మధ్య మంగళ హారతి యిస్తూ వుంటారు. గుమ్మాలదగ్గర. పీటలమీద కూర్చోపెట్టినప్పుడు మంగళహారతి పట్టుకురండర్రా అని కేకలు వేస్తుంటారు. ఒక్క మంగళ హారతి కూడా రాని ఆడపిల్లలు నేడు థవుజండ్స్‌లో వున్నారు స్కూళ్ళ లోనూ కాలేజీల్లోనూ, మంగళహారతి పాడ్డానికి స్టేటస్ అంటే ఆడబడుచో చెల్లో అక్కో అయివుండటం అవసరంగాని సంగీతం వచ్చివుండటం గొంతుక బాగుండటం అట్టే అవసరంలేదు.

రామచంద్రాయ జనకరాజజా మనోహరాయ మామకాభీష్టదాయ మహిత మంగళం" అని మునుపు ఎవరినోటంట విన్నా వినిపించేది. గౌరి నోములప్పుడు కాబోలు మంగళాహారతితో అంబ సావిత్రీ నీకూ అని కీచు గొంతుకలతో మేమంతా పాడేవాళ్ళం. అప్పుడప్పుడు స్త్రీల కార్యక్రమాల్లో రేడియోలో కమ్మగా వినదగ్గది పొదుపు ఉద్యమం, ఫామిలీ ప్లానింగ్ ప్రచారం కాదు ఆఖర్నో ఎప్పుడో పాడివినిపించే ఒక్క మంగళహారతి మాత్రమే. ఏదైనా అయిపోయిందనిపించేయటానికి మంగళ హారతి పాడించారని అంటారు. జనగణమన అన్నా మంగళహారతి అన్నా ఒకటే పర్సస్‌కి పనిచేస్తాయి. హరికథలూ, పాటకచ్చేరీలు, భజనలప్పుడు పవమాన సుతినిబట్టు పాదారవిందములకు....నీనామ రూపములకు నిత్య జయమంగళం - ప్రహ్లాద నారదాది" అనగానే అంతా ఒక్కమాటు లేచిపోయి గిరగిర గిర ప్రదక్షిణాలు చేసేవారు.

ఇప్పుడు వీటిస్థానం ఆక్రమించటానికి ఏ పాటలూ పనికిరావు. ఈ కస్టమ్స్ యీ మర్యాదలు మన జీవితానికి మంచి ఫినిష్ నిచ్చాయి. ఎంత పచ్చి మార్క్సిస్టయినా పొరపాటున హరి కథ పందిట్లో కూర్చుంటే "పవమాన సుతుడు బట్టు" అనగానే ఠక్కున లేచి నిల్చుంటాడు. అది త్యాగయ్యగారి ప్రభావం. "చరణములే నమ్మితి నీదివ్య" కాని, "నను పాలింప నడచి వచ్చితివా" కాని "నగుమోము" కాని పాడుతూంటే ఎంజాయి చెయ్యటానికి తెలుగువాడికి కారల్ మార్క్స కాని ఏంజెల్సు కాని స్టాలిన్‌కాని, మావోకాని అడ్డురాలేరు. రామదాసు, త్యాగయ్య, కబీరు వీళ్లని తల్చుగుంటూంటే "అహ్హా ఎందరో మహానుభవు లందరికీ వందనములు" అనిపిస్తుంది. దట్సాల్!